ఓటు అనే ఆయుధంతో.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

అత్యధిక జనాభా కలిగిన బీసీలకు కాంగ్రెస్, బీజేపీలు ప్రాధాన్యత ఇవ్వడంలేదు

బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలి

బీసీ బిడ్డ 'కాసాని' గెలుపుతోనే అది సాధ్యమంటున్న బీసీ సంఘాలు

బీసీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీల్లో విభేదాలు సృష్టించేందుకు కొందరు కుయుక్తులు పన్నుతున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు బీఆర్ఎస్ పార్టీ తప్ప ఇతర పార్టీలేవీ ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీసీ నేతలు వాపోతున్నారు. స్వలాభాపేక్ష కోసమే తప్ప బీసీ కులాల సమస్యల పరిష్కారానికి ఏ రాజకీయ నేత కూడా చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభలో బీసీలకు బీఆర్ఎస్ పార్టీ మంచి అవకాశం కల్పించిందని చెబుతున్నారు. బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలని, బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతోనే అది సాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. మన ఓట్లను మనమే వేసుకుందామన్న నినాదాన్ని బలంగా తీసుకెళ్లాలని, సభలు, సమావేశాలతో బీసీలను చైతన్యవంతులను చేద్దామని నేతలు పిలుపునిస్తున్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ)**

బీసీల సత్తా చాటుదాం

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటుదాం. అన్ని రాజకీయ పార్టీల నేతలు బీసీ సామాజిక వర్గానికి చెందిన మంచి వ్యక్తిని గెలిపించుకునేందుకు రాజకీయాలు పక్కన పెట్టాలి. మన ఓట్లు మనమే వేసుకుందాం. **- రమేశ్, తాండూరు**

బీసీ ముద్దు బిడ్డ జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుంది. పార్టీలకు అతీతంగా బీసీలమంతా ఒక్కటైతే బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేసిన జ్ఞానేశ్వర్‌ను బీసీలంతా ఆశీర్వదించాలి. బీసీలు సంపూర్ణ మద్దతు ఇస్తే పార్లమెంట్‌లో విజయం ఖాయం.

- ఎర్రం వసంత, మున్సిపల్ కౌన్సిలర్, తాండూరు

ఓటు బ్యాంకుగా చూసే నాయకులకు బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి కాసానిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో బీసీల ప్రాధాన్యత రాజకీయాల్లో మరింత పెరుగుతుంది. అన్ని పార్టీలు బీసీలకు సీట్లు ఇచ్చేందుకు ముందుకొస్తాయి. కాసాని గెలుపుతో బీసీల్లో చైతన్యం వస్తుంది.

- మల్లేశం, రామయ్యగూడ, వికారాబాద్

బీసీలు రాణించేందుకు ఇది మంచి అవకాశం

ఓటు మన చేతిలో ఉన్నది. ఇంతకన్నా ఏం కావాలి. కాంగ్రెస్ నాయకుల మాటలు బీసీలను అవమానపరుస్తూ.. అత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. వెనుకబడిన బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన నాయకున్ని పార్లమెంట్‌కు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- లక్ష్మయ్య, మాజీ సర్పంచ్, గుడుపల్లి, వికారాబాద్

కలిసికట్టుగా గెలిపించుకుందాం

బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. అనుభవం కలిగిన నేత కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు ఐక్యతను చాటి విమర్శలకు బుద్ధి చెప్పాలి.

- సాయినాథ్ కుమార్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, చేవెళ్ల

రంజిత్‌రెడ్డి ఓడిపోవడం ఖాయం

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను ఏకం చేసేందుకు ఎన్నో పోరాటాలు చేసిన నాయకుడు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా అనుభవం గలిగిన కాసాని జ్ఞానేశ్వర్ 100కు 100 శాతం గెలుపొందడం ఖాయం. రూ.500 కోట్లకు చేవెళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి టికెట్ కొనుగోలు చేసినా ఓడిపోవడం ఖాయం.

- తోట చంద్రశేఖర్, చేవెళ్ల మండల యువజన సంఘం అధ్యక్షుడు, చేవెళ్ల

బీసీ ఉద్యమ నేతను గెలిపించుకుందాం

ఎలాంటి స్వార్థం లేకుండా సంవత్సరాల తరబడి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. బీసీలు రాజ్యాధికారం వైపు రావాలని ఎన్నో ఉద్యమాలు చేశారు. ప్రతి ఒక్కరికి చేదోడువాదోడుగా ఉన్నారు. 93 బీసీల కులాలను ఏకం చేసిన బీసీ ఉద్యమనేత కాసాని. అలాంటి మంచి వ్యక్తిని పార్లమెంటుకు పంపిద్దాం.

- అనిల్‌కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు

కాసాని గెలుపునకు కృషి చేద్దాం

చేవెళ్ల పార్లమెంటు నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం కృషి చేద్దాం. ప్రతి బీసీ ఓటర్‌ను తట్టి లేపుదాం. ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు. బీసీలను గుర్తించి అన్ని రంగాల్లో బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చింది కేసీఆర్. కుల వృత్తులకు జీవం పోశారు.

- పవన్ యాదవ్, యాదవ సంఘం నాయకుడు

బీసీ నాయకుడు గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీలపై అనుచిత వాఖ్యలు చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి బీసీ ఓటర్‌పై ఉన్నది. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి కేసీఆర్ బీసీలకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నారు. అభ్యర్థి కాసానికి రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్నది.

- ప్రవీణ్‌గౌడ్, కిస్మత్‌పూర్

సమయం ఆసన్నమైంది

బీసీలందరూ ఏకమై ఈ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. చేవెళ్ల నుంచి మొదటిసారిగా బీసీకి టికెట్ దక్కడం అభినందనీయం. వివిధ పార్టీలకు అతీతంగా కాసానిని గెలిపించుకుందాం. అన్ని కులాల వారు కలిసి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహిస్తాం. రాష్ట్రంలో 70 శాతం ఉన్న బీసీలు సత్తా చాటాల్సిన సమయం వచ్చింది.

- గణేశ్‌యాదవ్, బండ్లగూడ

బీసీల కోసం పోరాడుతున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించి మన బీసీల సత్తా ఏంటో చూపాలి. కొన్నేండ్ల తరబడి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాసానిని గెలిపించాలి. మన జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ నాయకులు మనకు అవకాశాలు తక్కువగానే ఇస్తున్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం.

- వెంకటయ్య, బీసీ రైతు, అయినాపూర్, దోమ మండలం

గౌరవం నిలువాలంటే గెలిపించి తీరాలి

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం బీసీలంతా ఐక్యంగా నిలువాలి. బీసీల ఐక్యతను చాటి మన గౌరవం నిలువాలంటే తప్పకుండా కాసానిని గెలిపించి తీరాలి. అగ్రకులాల నాయకులు మన బీసీలను హేళన చేసి మాట్లాడుతున్న ఈ తరుణంలో వారికి మన ఓటుతోనే సరైన బుద్ధి చెప్పాలి.

- నర్సింహులు, బీసీ సెల్ దోమ మండల అధ్యక్షుడు, రాకొండ

బీసీల గళం వినిపించాలంటే బీఆర్ఎస్ రావాలి

పార్లమెంట్‌లో బీసీల గళం వినిపించాలంటే అది కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలి. పదవులు, వ్యాపారాల కోసం పార్టీలు మారే మోసగాళ్లకు తగిన గుణపాఠం చెబుదాం. జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపి, బీసీల గళం వినిపిద్దాం.

- మహేందర్ ముదిరాజ్, మియాపూర్

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

బడుగు, బలహీన వర్గాల పక్షాన నిరంతరాయంగా కొట్లాడుతున్న బీసీ నేత, బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి, గులాబీ జెండాను ఎగరేద్దాం. బీఆర్ఎస్ అడ్డాగా ఉన్న చేవెళ్లలో ముచ్చటగా మూడోసారి గెలిపించి, అధినేత కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం. అమలుకు సాధ్యంకాని హామీలను నమ్మి మరోసారి మోసపోయేందుకు బీసీ, మైనార్టీలు సిద్ధంగా లేరని చాటిచెబుదాం.

- మహమ్మద్ ఖానీం, కొండాపూర్

కాసాని గెలిస్తేనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ మండలంలోని పాలమాకుల నాయకులతో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 28 : చేవెళ్ల ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సూచించారు. ఆదివారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల, ముచ్చింతల్, ఘాన్సిమియాగూడ గ్రామాలకు గ్రామాలకు చెందిన బూత్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో తన నివాసం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల ఎంపీగా కాసాని గెలుపునకు కృషి చేయాలని సూచించారు. బీసీ నాయకుడైన కాసాని గెలిస్తేనే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వివరించారు. బీసీ నాయకుడిని గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజేంద్రనగర్ నుంచి భారీ మోజార్టీ ఇవ్వాలని.. అందుకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు వేసే విధంగా చూడాలన్నారు. జాతీయ పార్టీలుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ,బీజేపీలకు ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేవెళ్ల పార్లమెంట్‌కు ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతం లో చేసిన అభివృద్ధి పనులు తప్ప వారు చేసిందేమిలేదని వివరిం చారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు 15రోజుల పాటు సైనికుడిలా పనిచేసి అభ్యర్థి కాసానిని గెలిపించాలన్నారు. సమావే శంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, జగన్‌గౌడ్, రవీందర్‌నాయక్, కృష్ణయ్యగౌడ్, రాంనాథ్ ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, శివరాంనాయక్, నరేశ్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల్లో ఇంటింటి ప్రచారం

పాల్గొన్న కాసాని సతీమణి చంద్రకళ , కుమారుడు సాయి



ఖానాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి చంద్రకళ, కుమారుడు సాయి

మణికొండ, ఏప్రిల్ 28: చేవెళ్ల గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరవేసి బీసీల సత్తాచాటుదామని మండల మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్‌ముదిరాజ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి కాసాని చంద్రకళ, కుమారుడు సాయి , పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెట్టి తన భర్తను గెలిపించాలని చంద్రకళ ఓటర్లను అభ్యర్థించారు. బడుగు బలహీన వర్గాల కోసం శక్తివంచన లేకుండా పని చేస్తున్న కాసానిని చేవెళ్ల గడ్డపై గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భిక్షపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో సన్నాహక సమావేశం...

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అఖండమైన మెజార్టీతో గెలిపించుకోవాలని మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మణికొండ బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వార్డుల వారీగా నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాములు, కుమార్, లక్ష్మణ్, జయరాజ్, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నేతల ప్రచారం



ఖైరతాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో గోవర్ధన్ రెడ్డి, తదితరులు



సోమాజిగూడలో ఎన్నికల ప్రచారంలో ప్రసన్నరామ్మూర్తి తదితరులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 28 : సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, సోమాజిగూడ డివిజన్‌లో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకురాలు కె.ప్రసన్న రామ్మూర్తి నేతృత్వంలో ప్రచారం నిర్వహించడంతో పాటు ఓటర్లకు బీఆర్ఎస్ స్టిక్కర్లు, కరపత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం, గ్రేటర్ హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల ఆనంద్, కన్నా యాదవ్, శ్రీనివాస్, తేజా చౌదరి, పాశం వెంకటేశ్, ఎస్‌కే అహ్మద్, ఆశీష్ కుమార్ యాదవ్, రోహిత్, జహంగీర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి



దోభీఘాట్ బస్తీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ కవితారెడ్డి

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం వెంకటేశ్వరకాలనీ డివిజన్, పంజాగుట్ట దోభీఘాట్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో కలిసి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమం లో కీలకపాత్ర పోషించడంతో పాటు నిబద్ధత కలిగిన పద్మారావుగౌడ్‌ను ఎంపీగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్దపు మాటలను ప్రజలు గమనిస్తూ ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు..

రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తలు

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 28 : పంట వ్యర్థాలను వ్యవసాయ అవసరాలతోపాటు, గృహ పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించాలి తప్పా తగుల బెట్టవద్దని రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధానంగా ఆహార పంటలైన గోధుమ, వరి, వ్యర్థాలను అధిక మొత్తంలో తగుల బెట్టడం వల్ల ఒక టన్నుకు దాదాపు 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25.0 కిలోల పొటాషియం , 1.2 కిలోల గంధకం , 400 కిలోల సేంద్రియ కర్బనం కోల్పోతున్నామన్నారు. నేలలో ఉష్ణోగ్రతలు పెరిగి మేలు చేసే క్రీములు చనిపోవడం వల్ల సేంద్రియ కర్బనం అందుబాటులో లేక వేర్లు తగినంతగా వృద్ధి చెందవని, కార్బన్‌డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్‌డై ఆక్సైడ్ , ఎరోసైన్ రేడియో ధార్మిక పదార్థాలు ఎక్కువై వాయి కాలుష్యానికి దారి తీస్తోందని అన్నారు. రైతాంగం సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టి పంట అవశేషాలను కాల్చుకుంటూ ఆధునిక పద్ధతుల్లో విలువలు జోడించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట వ్యర్థాలను పశువులకు మేతగా , బెడ్డింగ్‌గా, మల్చింగ్‌గా , వంటచెరుకుగా, బయోగ్యాస్‌గా, జీవన ఎరువులుగా ,కంపోస్టు తయారీకి, పుట్టగొడుగుల పెంపకంకు ఉపయో గించవచ్చునన్నారు. పంట వ్యర్థాల సమర్థ వినియోగానికి హైడ్రాలిక్, రివర్సబుల్ మౌల్డ్, నాగలి మల్టీ క్లాఫ్ హైడర్ రోటరీ మల్చర్ ,ప్రబ్ మాస్టర్, వరిగడ్డి చాపర్, రూట్‌వే టర్, పత్తి, మొక్క జొన్న, భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారం పెరుగుతుందన్నారు. జాతీయ సేంద్రి య వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్తలు పంట అవశేషాలు కల్పాడానికి ప్రత్యామ్నాయంగా వేస్ట్ డీకంపోజర్‌ను అందు బాటులోకి తెచ్చారని అన్నారు. అతితక్కువ ఖర్చుతో పొలంలోని పంట అవశేషాలను నెల రోజుల్లో కుళ్లి పోయే లా చేయాలని, పంట అవశేషాలను తగుల బెట్టడం ద్వా రా ఏర్పడే వాయి కాలుష్యాన్ని తగ్గించడం, నేల ఆరోగ్యా న్ని కాపాడడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నా రు. నిర్వహణ వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చే యడానికి రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా కృషివిజ్ఞాన కేంద్రాలు ,ఏరువాక కేంద్రాలు, పంట వ్యర్థా ల యాజమాన్యం అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు.

హోం ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ఏఆర్వోలు దశరథ్‌సింగ్‌రాథోడ్, నయీముద్దీన్

4,6 తేదీలలో హోం ఓటింగ్

నేడు పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కార్యక్రమం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 28: లోక్‌సభ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా హోమ్ ఓటింగ్‌పై ఎన్నికల అధికారులు దృష్టి పెడుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు మే 4,6 తేదీలలో హోం ఓటింగ్ జరగనుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1,818 మంది పీడబ్ల్యూడీ ఓటర్లు, 85 ఏండ్లు పైబడిన 2,187 సీనియర్ సిటిజన్ ఓటర్లున్నారు. ఆయా ఓటర్లలో 97 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా 90 మంది ఓటర్లకు ఎన్నికల అధికారులు హోం ఓటింగ్‌కు అనుమతించారు. ఆయా ఓటర్లకు ఇంటివద్దే పోస్టల్ బ్యాలెట్ అమలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 85 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్‌కు, పర్సన్ విత్ డిజేబుల్ (పీడబ్ల్యూడీ) ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై సోమవారం వెంగళరావు నగర్ డివిజన్, శ్రీనివాస నగర్ కాలనీలో ఎన్నికల సిబ్బందికి అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని ఏఆర్ఓ, ఖైరతాబాద్ తాసీల్దార్ నయీముద్దీన్ తెలిపారు. రెండు రోజులపాటు హోమ్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టనున్నామని ఏఆర్ఓ.. సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్ తెలిపారు. ఈ మేరకు యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హోమ్ ఓటింగ్‌పై ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 28 : లోక్‌సభ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదుచేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకుగాను జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల అధికారులు ఓటర్ స్లిప్‌ల పంపిణీ ముమ్మరం చేశారు. ప్రతి ఓటరుకు పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన సమాచారంతో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్నారు. ఆయా ఓటరుకు పోలింగ్ స్టేషన్ లొకేషన్‌తోపాటు పోలింగ్ బూత్ నంబర్ సమాచారాన్ని వీఐఎస్‌లో తెలియజేస్తున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 8.5 శాతం పోలింగ్ స్లిప్‌లు పంపిణీ చేశామని ఏఆర్ఓ, ఖైరతాబాద్ తాసీల్దార్ నయీముద్దీన్ తెలిపారు.

మేడే వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ..

హిమాయత్‌నగర్, ఏప్రిల్28: నగరంలో రవాణారంగంలో పనిచేసే కార్మికులు వాడవాడల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి పిలుపు నిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో మేడేకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

- మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 28: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, బాబులేరెడ్డినగర్‌లో ఏఐటీయూసీ నాయకులు, కార్మికులతో కలిసి మేడే వాల్‌పోస్టర్ ను ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి విడుదల చేశారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి..

కేబీఆర్ పార్కువద్ద ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి మాధవీదేవి, తదితరులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి మాధవీదేవి సూచించారు. నకిరేకల్‌లోని గాంధీ గుడి, స్వీప్ ఆఫ్ ఎలక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కును ఉన్న విలువ దేనికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గుడి చైర్మన్ భూపాల్‌రెడ్డి, విశ్రాంత ఐపీఎస్ అధికారులు కోడె దుర్గాప్రసాద్, మాలకొండయ్య, ఐఏఎస్ అధికారులు రాంపుల్లారెడ్డి, ఐఆర్ఎస్ అధికారులు పీవీ.రావు, మంగబాబు, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రావు, ఐఎఫ్ఎస్ అధికారులు హరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలు..

అత్తాపూర్, ఏప్రిల్ 28: అగర్వాల్ సమాజ్ అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆద